# చిన్నతల్లి కాకా హోటేలు లోక

“పైప్ లైన్లు...ఎరువుల జట్టీ...
చిన్న తల్లి హోటేలు,...
దిగాల్సార్! దిగాలి!” అంటూ బస్సు తలుపుమీద ఒక్క చరుపు చరిచేడు క్లీనరు రాములు. రెండో నెంబరు బస్సు బుర్రుమని శబ్దం చేస్తూ ఆగింది. బస్సు పూర్తిగా ఆగకుండానే ఒడుపుగా క్రిందకు దూకి మళ్ళీ స్టేజి పేర్లన్నీ ఏకరువు పెట్టేడు.

వాడి అరుపు విని ప్రక్కనే వున్న పాక హోటేల్లోంచి తల బయటకు పెట్టి చూసింది చిన్న తల్లి!

“ఏ్రరోయ్! నా ఒడేలుని కూడా ఒక స్టాపు చేసి పారేసినావేటి? ఒకసారి ఇలా వచ్చి టీ తాగిపో!” అంటూ ఆప్యాయంగా పిల్చింది.

“ఇప్పుడు కాదే! మాపులికొస్తాను. బుడ్డి జాగర్త చేసి వుంచు” అంటూ చిన్న తల్లిని అపాదమస్తకం తినేసేలా చూసి ముసిముసిగా నవ్వేడు రాములు.

ఆ నవ్వుతో కక్కుతో గారబట్టిన వాడి పళ్ళన్నీ బయటకు వచ్చి అసహ్యంగా తొంగి చూశాయి!

చిన్నతల్లి ‘గయ్యి’మంది!

“ఓరారే! నీ పిటీ బస్సుకి నాగే నీ నోటికి కూడా బ్రేకుల్లేకుండా పోతోం దేర్రోయ్! కాస్త ఒళ్ళు దగ్గిర పెట్టు కుండు!....ఈ చిన్నతల్లంటే ఏటను కున్నావో....” అంటూ బూతుల దండకం ప్రారంభించింది.

రాములు అదేం వినిపించుకోకుండా “అ! ఎక్కాల్సార్! ఎక్కాలి! మల్కాపురం, శ్రీహరిపురం, యారాడా పార్కు!” అంటూ మనుషుల్ని ఒడుపుగా లోపలకు కూరి తాను ఊచ పట్టుకొని వేళ్ళాడుతూ మళ్ళీ బస్సు రేకుమీద మరో చరుపు చరిచేడు! “ఎనకాల నెంబరు ఫిఫ్టీనొస్తుంది... కాస్త ఉషారుగా పోనీవోయ్ నాగేశ్వర్రావ్!” అంటూ డ్రైవర్ని తొందరచేశాడు.

మత్తగజంలా మెల్లగా ముందుకు కదిలిన బస్సు లేడిలా వేగాన్ని పుంజు కుంది।

పింధియా జంక్షను దాటి బస్సు కను మరుగయ్యేంతవరకూ రాములుగాణ్ణి తిడు తూనే వుంది చిన్నతల్లి.

చిన్నతల్లి నోరు తిడుతున్నా. ఆమె చేతులు మాత్రం చకచకా తమ పనిని చేసుకుపోతున్నాయి. ఒక చేతిలోని టీ ఫిల్టరులోకి మరో చేతిలోని గ్లాసులోంచి మరుగునీళ్ళు పడి కింద సిల్వర్ మగ్గులోకి

బొట్టు। స్థూపంలాగ క్రిందనుండి పై వరకూ ఒకటే పుష్టిగా వుంటుంది। గెల వేసిన అరటిచెట్టులా పిటపిటలాడుతూ వుంటుంది। 'లైట్ హౌస్' కొండమీద నుండి యారాడ లోయలోకి దిగిన వంపు ల్లాగ, నడి నెత్తిమీదనుండి దిగిన జుట్టు పాయల్లా విడి ప్రక్కలకు దిగి మెడ వెనక్కి మళ్ళి చక్రంలా చుట్టుకున్నట్లు వుంటుంది। అమావాస్య నాటి చీకట్లో 'రెడ్ లైట్ హౌసు'లాగ చెవుల్ని కప్పిన నల్లని జుత్తు మధ్యనుండి రెండు రాళ్ళు ఎర్రగా మెరుస్తూ వుంటాయి।

# హోటల్ మేనకా అను ఉద్యోగవిజయాలు

'డికాషన్' దిగిపోతోంది. మగ్గులోని డికాషను మరుక్షణంలో చేయెత్తుకు లేచి పాలగ్లాసులోకి ఒలికి టీ రూపాన్ని సంత రించుకుంటోంది. నురుగు తేలేవరకూ పైకి కిందకి పరుగెత్తిన 'టీ' గ్లాసుల్లో నిండి బల్లమీదకు 'సప్లయి' అయిపోతోంది.

చిన్నతల్లి పేరుకు మాత్రమే చిన్న తల్లిగానీ, చూడటానికి మాత్రం పెద్ద తల్లిలాగే వుంటుంది।

గుండ్రని ముఖం, వెడల్పయిన నుదురు. నుదుట నయాపైసంత కుంకుమ

అప్పుడే చింతపండు పెట్టి తోమిన కొత్త ఇత్తడి సిబ్బిలా అతి ఉగ్రంగా వుంటుంది చిన్నతల్లి.

చిన్నతల్లికి ఈ కాకా హోటలే కాకుండా 'బోర్డు' సైడు బిజినెస్సులు వున్నాయి. ఓడలమీద వచ్చే ఖరీదయిన మందు సీసాల్ని ఒడుపుగా సంపాదించి,

ద్విభాష్యం రాజేశ్వరరావు

మూడువెల్ల లాభానికి బ్రోకర్ల ద్వారా అమ్మింపచేస్తుంది.

ఎనిమిది రూపాయల రేటుమీద వి పెయా జంక్షన్‌లో ఎనిమిదివందల రూపాయలు వడ్డీలకు తిప్పుతోంది.

చిన్నతల్లి హోటల్లో బోండాలు తిన్న వాడెవడూ మరి ఆ రుచి మరిచిపోడు. ఆ దారిలో వచ్చే పోయే పిటీ బస్సు కండెక్టర్లూ, క్లీనర్లూ చిన్నతల్లికి పేరు పేరునా తెలుసు. ఎరువుల ఫ్యాక్టరీకి గంధకం తోలే ట్రక్కు డ్రయివర్లందరినీ చిన్నతల్లికి బాగా తెలుసు. 'బేసులో నేవీ వాళ్ళ దగ్గరనుండి బౌటరు హార్బరులో కూలోళ్ళవరకూ అందరూ చిన్నతల్లి హోటల్లో ఒకప్పుడు టీనీళ్ళు తాగినోళ్ళే. అదీకాక ఆ చుట్టుపక్కల మళ్ళీ సింధియా జంక్షనువరకూ టీ కొట్టే లేదు. అందుకే చిన్నతల్లి బేరానికి లోటుండదు. ఉదయం నుంచి రాత్రి రెండుగంటలవరకూ రెండు చేతులా నిండుగా ఆర్జిస్తోంది. ఆమె మెడలో వున్న జిగినీ గొలుసు లగాయతు చెవులకున్న రాళ్ళ దుద్దులవరకూ అన్నీ దాని ఆర్జనమీద కొన్నవే.

చిన్నతల్లికి ఇంకా పెళ్ళవలేదు. దానికి ఇంతలో చేసుకోవాలని కూడా లేదు. ఎవడో ఒక మొగవెధవ క్రింద అంట్లు తోముతూ పడివుండటమంటే దానికి సుతరామూ ఇష్టం లేదు 'తినడానికి తిండి వుంది, సినీమాలకి డబ్బుంది. పక్క లోకి దొరబాబుంటే ఇంక పెళ్ళెందుకు?' అనేది చిన్నతల్లి అభిప్రాయం. ఐదేళ్ళ నుండీ అందుకే చిన్నతల్లి వ్యాపారాలన్నీ నిర్విఘ్నంగా సాగిపోతున్నాయి.

''ఆ. స్పెషల్ టీ. స్ట్రాంగ్. పంచ దార తక్కువా.'' అంటూ అరిచేడు సిసింద్రీగాడు, గ్లాసులు కడిగి బేబులుమీద పెడుతూ.

"స్పెషల టీ ఎవుడికిరోయ్.''అంటూ చిన్నతల్లి సిసింద్రీగాడి వైపు చూసింది. అంతలోనే దాని దృష్టి సిసింద్రీగాడి మీద నుంచి మరలి అప్పుడే వచ్చి బెంచీమీద కూలబడిన పోలీసు అప్పలస్వామి మీద పడింది.

అప్పలసామి 'సాపర్స్ బ్రిడ్జి దగ్గరకి అప్పుడప్పుడు బీటుకొస్తూంటాడు. ఆ వంతెనమీద 'వన్ వే ట్రాఫిక్' అవటం వలన వచ్చేపోయేబస్సులతో ఎప్పుడూ ఏవో గొడవలు వస్తూనే వుంటాయి, బస్సులు. లారీలే కాకుండా కోరమాండల్‌కీ, కాల్టె క్సుకీ వేగన్లు తెచ్చే ఇంజన్లు కూడా ఆ బ్రిడ్జీ మీదనుండే రావాలి. అక్కడ జండా చూపించి ట్రాఫిక్ కంట్రోల్ చేయ టానికి ఒక కుర్రాడు వుంటాడు. కాని వాడి జండా రూల్సు ఎవ్వరూ పాటించరు. అందుకని ఓ ఏడాది నుండీ అక్కడ ఒక బీటు కానిస్టేబుల్ని వేస్తున్నారు. కానిస్టే బులు కాదుగదా, కలెక్టరొచ్చి అక్కడ నిల బడ్డా గొడవలు మాత్రం తప్పవు. రెండు

వైపులనుండీ బస్సుల వాళ్లు బ్రిడ్జిమీద కొచ్చేస్తారు. మధ్యలోకి వచ్చాక 'నువ్వు వెనక్కు వెళ్ళు!' అంటే 'నువ్వెళ్లు' అని పోట్లాడుకుంటారు. ఒక గంటకుగాని ఆ తగువు చల్లారదు! ఈలోగా రెండు వైపులా వాహనాలు అరమైలు పొడవున తోకలా తయారవుతాయి! మళ్ళీ అన్నీ వెనక్కు వెళ్ళి ట్రాఫిక్ క్లియర్ అయే సరికి మరోగంట పడుతుంది. ఉన్న ఒక్క బీటుకానిస్టేబులూ బీడీ కాలుస్తూ నిలబడటం తప్ప ఇంకేమీ చేయలేడు! ఈ వేదాంతం కూడా నేటి నీ మొకానికి!" అంటూ ఛీత్కారంగా అప్పలసామి వైపు చూసి "ఒరేయ్! ముందు అడివ్వాల్సిన పద్దాను గణాలు పుచ్చుకో!" అంది పిపీంద్రీ గాడితో.

పిపీంద్రీగాడు మాట్లాకుండా ఓసారి అప్పలసామి వైపు చూసి తర్వాత టేబిల మీది ఖాళీ గళాసుల్ని తీసి బాల్చీలో పడేస్తున్నాడు!

అప్పలసామి లాగు జేబులోంచి పొగాకు

---

**'అరాచకం' ఎక్కడయినా ఒకటే! అంతస్తునుబట్టి తారతమ్యాలు!**

**ప్రభుత్వమే గడ్డి తింటూంటే ప్రజలేం చేస్తారు?**

---

అప్పలసామికి బాగా తలకెక్కింది! అందుకే అతడు డ్యూటీలో సగంసేపు బీటు వదలి చిన్నతల్లి హోటల్లోనే వుంటాడు!

"ఎవుడికేటే, నాకే! నీ టీ కొట్టుకొచ్చి స్పెషలు టీ తాగేవోడు ఇంకెవడుంటాడు?" అన్నాడు అప్పలసామి చిన్నతల్లి వేపు చిలిపిగా చూస్తూ.

అప్పలసామి వయసు మళ్ళినా కోరిక మాత్రం మళ్ళలేదు!

"పైసా డబ్బులికి దిక్కులేకపోయినా, గోటుకేం తక్కువ లేదు! స్పెషలు టీ

రెమ్మ తీసి రెండు వేళ్ళతో ఒడుపుగా తట్టి ఇసుక దులిపేడు. తరువాత రెండు పళ్ళ మధ్య చిగురు బిగించి. ఈనె తీసి. పాయలు చేశాడు. చొక్కా జేబులోని కాగితం పొట్లంలోంచి పొత్తితీసి రెమ్మలమధ్య ఇరికించి చుట్ట చుటేడు! దాని చిగురు పళ్ళతో కొరికి ఉమ్మేసి తాపీగా అన్నాడు. "నిన్నటి మాపులి టీతో కలిసి పద్దాలుగణాలు అయిందా! అయితే ఈ యేళతో రూపాయ వుద్ది! ఏకంగా రేపు రూపాయి నోటిచ్చేస్తాన్లే! రేపు మన మామూళ్ళు వసూలవుతాయి!" మాటలు క్లుప్తంగా ముగించి

ప్రక్కవాడి జేబులోంచి అగ్గిపెట్టి తీసిచుట్ట ముట్టించాడు.

"అదేం కుదర్దు! అరువు బేరాలతో ఇప్పటికే రెండొందల రూపాయలకి కాళ్ళొచ్చేయి. మీ కందరికీ పెట్టుబడెట్టి పోసించటానికి నే నిక్కడేం నోట్లు ముద్దరెయ్యటం లేదు!" అంటూ అప్పలసామి వైపుతిరిగి కస్సుమంది చిన్నతల్లి.

"నోట్లు ముద్దరెయ్యక పోతేనేం! సీసాల్ని రూపాయల కింద మార్చడం నేదేటి?" అంటూ కాస్త జబర్దస్తీ చూపించేడు అప్పలసామి.

"బెదిరిత్తన్నావేటొరే! నీలాటోళ్ళవి లచ్చమందివి చూసేను. ఈ బెదిరింపులకి నేను లొంగుతాననుకున్నావేటి? నీకీయాళ టీ అరువిచ్చేదిలేదు! ఏం చేస్తావేటి?" అంటూ యుద్ధానికి దిగింది.

కొట్లో టీ తాగుతున్న వాళ్ళందరూ అప్పలసామికేసి తేలిగ్గా చూశారు. కొంత మంది హేళనగా నవ్వేరు! అప్పలసామి కూడా ఎంతయినా చీమూ, రక్తమూ,ఎర్ర టోపీ వున్న పోలీసోడే! లంచాలు తిని ఎన్ని కేసులొగ్గేసినా, నెలాఖరున లైటు ల్లేని సైకిలు కేసులయినా పట్టుకుంటున్న వాడే!

చిన్నతల్లి మాటలతో వాడికి తల కొట్టేసినట్లయింది!

"నీకింత పొగరెక్కిందేటే! సరే అయితే, రేపీయాళ్టికి నీ హోటేలు ఎక్కడుంటుందో నే చూస్తాను!" అంటూ విసవిసలాడుతూ బెంచీ మీదనుంచి లేచి వెళ్ళబోయాడు.

"వెళ్తే ఎళ్ళావుగానీ ముందు నా కివ్వాల్సిన పద్దానుగణాలూ ఇచ్చి మరీ ఎల్లు." అంటూ అడ్డుకుంది చిన్నతల్లి.

అడ్డుపడిన చిన్నతల్లిని పక్కకునెట్టి ముందుకి వెళ్ళిపోయాడు అప్పలసామి! కనుమరగయ్యేంత వరకూ వాణ్ణి తిడుతూనే వుంది చిన్నతల్లి!

అయితే, విసవిస లాడుతూ వెళ్ళి

మిస్ టేక్స్

మేనేజర్: నీ టైపింగ్ రోజురోజుకూ యింప్రూవ్ అవుతూంది, పది తప్పులే కనిపించాయి.

లేడీ టైపిస్ట్: థ్యాంక్యూ సార్!

మేనేజర్: రెండో లైను చదవనీ!



పోయిన అప్పలసామిగాడు ఇంత పనిచేసి తన కొంప ముంచుతాడని మాత్రం అనుకోలేదు చిన్నతల్లి। ఈయేళ పోరుసానికి పోతే, రేపు కాళ్ళదగ్గరికి వస్తాడనుకొంది. కాని మర్నాడు ఉదయం తన హోటేలు ముందు పోలీసు జీపు ఆగగానే చిన్నతల్లి గుండెలో రాయిపడింది।

ముందు సీటులోంచి ఇనస్పెక్టరు రాఘవరావు బాబు, ఇంకెవళ్ళో ఇద్దరు ఆఫీసరూ దిగేరు। వెనుకనుండి అప్పలసామితో బాటు మరో ఇద్దరు కానిస్టేబిళ్ళు బయటకు దూకేరు।

"ఇదే పాకసార్। ఇంతకుముందు నేను చాలాసార్లు వార్నింగు లిచ్చేను

అయితే బొత్తిగా మొండి ఘటం బాబూ. బుద్ధులు కూడా సప్లయి చేస్తుంది సార్." అంటూ అప్పలసామి ఇనస్పెక్టరుబాబుతో చెప్తున్నాడు.

చిన్నతల్లి ప్రాణాలు పైకెగిరి పోయాయి!

'ఇనస్పెక్టరు రాఘవరావుబాబు ఇంతకు ముందు తన దగ్గిర లంచాలు తిన్నవాడే! అయితే మాత్రం, ఇంత మందితో కలిసి వచ్చాడంటే ఈసారి హడావుడే చేసేటట్టున్నాడు.' అనుకొంది చిన్నతల్లి.

'ఎంతపని చేసినావురా అప్పలసామీ!' అనుకుంటూ నెత్తిమీద చేతులేసుకుంది.

ఇనస్పెక్టరుబాబు చేతిలోని లాఠీ ఆడించుకుంటూ చిన్నతల్లి దగ్గిరకొచ్చేడు.

"చిన్నతల్లివి నువ్వేకదూ!" అన్నాడు ఆపాదమస్తకం వరకాయించి చూస్తూ.

"నేనే బాబూ!" అంది భయంగా ఇంతకు ముందు సీహరిపురాన్న కిళ్ళీబడ్డీ వుండేది కదా!" అంటూ ఇంతకు ముందు రాఘవరావు తన దగ్గిర లంచం తిన్న రోజుల్ని కూడా జ్ఞాపకం చేయటానికి ప్రయత్నించింది.

"ఊఁ! అయితే నీకీ వ్యాపారంపాతదే నన్నమాట! అప్పలసామీ, వన్‌నాట్‌నైన్ మీరిద్దరూ కలిసి అంతా సోదా చెయ్యండి అంటూ పోలీసుల్ని హెచ్చరించేడు రాఘవరావు.

ఇనస్పెక్టర్ నోటినుండి ఆ మాటలు రావటమే తరువాయిగా వాళ్ళిద్దరూ సింహాల్లా హోటల్లోకి ఉరికేరు!

హోటల్లో టీ తాగుతున్న వాళ్ళందరూ ఈ గొడవకి భయపడి ఒకళ్ళ వెనక్కాల మరొకళ్లు మెల్లిగా బయటకు జారుకున్నారు.

చిన్నతల్లి గొల్లున ఏడుస్తూ ఇనస్పెక్టరు బాబు కాళ్ళ మీద పడింది.

"బాబూ! నా కాపరాన్ని నట్టేట్లో కలిపేకండి! నా బతుకు బుగ్గులో పోసేకండి. మీకేం కావలిస్తే అదిచ్చుకుంటాను!" అంటూ గోలపెట్టింది.

కెమెరామెన్ ————

● రెడీ....లైట్సాన్.

ఇనస్పెక్టరు గట్టిగా కసురుతూ లాఠీ కర్రతో చిన్నతల్లిని పక్కకు తప్పించే శాడు.

"ఇదిగో సార్! అంతా ఫారిన్ సరుకే మీలాటి వోళ్ళకి కూడా ఇలాటి సరుకు దొరకదు!" అంటూ వన్ నాట్ నైన్, 'వాట్ 69' సీసాలు పట్టుకొని బయటకు వచ్చాడు.

"అమ్మ గడుసు ముండా! ఎంత మంచి సరుకుదాచావే!" అంటూ సంబరపడి పోయేడు ఇనస్పెక్టరు రాఘవరావు. కాకా హోటేల్లో బల్లక్రింద చిన్నతల్లి దాచిన సీసాల నన్నిటినీ జీపులోకి ఎక్కించేరు పోలీసులు!

తరువాత చిన్నతల్లిని చెరో రెక్క పట్టుకొని ఈడ్చుకొచ్చి జీపువెనక సీట్లో కూచో బెట్టారు.

చిన్నతల్లి ఏడుస్తూ పిసింద్రీగాడికి అంపకం పెడుతూంటే పోలీసు జీపు మెల్లగా కదిలింది.

ఆ విశాలపట్నానికి నడిరోడ్డు మీద కేవలం గొప్పవాళ్ళకి మాత్రమే అందే టంత ఎత్తులో హోటలు 'మేనక' వుంది!

ఆ హోటలునిండా దేదీప్య మానంగా వెలిగిపోయే నియాన్ దీపాలున్నాయి! గోడలనిండా అతిఖరీదయిన వర్ణచిత్రా లున్నాయి! నేలనిండా మెత్తని వెల్వెట్‌ని గుర్తుకు తెచ్చే కార్పెట్‌లు పరిచివున్నాయి! వాటి మీద నడుస్తూ వుంటే జన్మలో ఏనాడూ తాగని మనిషి కూడా తాగినట్టే ఫీలవుతాడు!

ఆ హోటలు ప్రాభవాన్ని కాపలా కాస్తూ చుట్టూ ఎత్తయిన ప్రహరీ గోడ వుంది! గేటునుండి తిన్నగా లోపలకు వచ్చేస్తే హోటలు మధ్య భాగంలో విలా సంగా నీళ్ళు చిమ్మే ఫౌంటెన్ వుంది!

ఫౌంటెన్ క్రింద రంగు రంగుల చేప లున్నాయి!

ఆ చేపల ఒంపుసొంపుల్ని చూసి ఆనం దించేందుకు నీటి క్రింద రంగురంగుల దీపాలున్నాయి!

డైరెక్టర్ ——————————

❊❊ కట్....లైట్సాఫ్.

ఆ హోటలు కొచ్చే పెద్దమనుష్యులకు మదిర అందజేయటానికి 'లక్కీ-స్టార్' బార్ వుంది. అందులో మదిర అందించే మత్తుతో బాటు కైపు అందించటానికి ఒక 'కైజారు' వుంది. ఆ కైజారు పేరు 'లూసీ.'

'లూసీ' సన్నగా జువ్వలా వుంటుంది; ఆమె జుత్తు ఉంగరాలు తిరిగి 'క్లిప్స్'తో బంధించబడి అందంగా వుంటుంది. ఆమె కళ్ళకు రాసుకున్న సుర్మాలూని మెరుపులా గాంధీగారిలాటి వాడినయినా 'లక్కీ-స్టార్' బార్‌కు లాక్కొచ్చేలా వుంటాయి. ఆమె చిరునవ్వు ప్రవరుళ్ళాటి వాడినయినాపందిరి మంచం మీదకు తోసేసేలా వుంటాయి.

ఆమె పెదాల్లోని తడిని, కళ్ళల్లోని మత్తును చూసి చలించని మనిషెవరయినా వుండే వాడు అసలు మగవాడు కాకపోయి వుండాలి.

ఆమె ఒంటి మీద దుస్తులు కప్పిన భాగంకంటె కప్పని భాగమే ఎక్కువగా స్పష్టంగా కనుపిస్తుంది. ఆమె ధరించిన దుస్తులు అతిపల్చగా వుండి ఆమెలోని ఒంపుల్ని సొంపుల్ని బయటకు తెస్తూంటూయి.

ప్రస్తుతం లక్కీ-స్టార్ బార్ మధ్య హాల్లో పల్చని నీలంరంగు వెలుగు క్రింద విలాసంగా నృత్యం చేస్తోంది లూసీ. ఆమెకు వెనుకగున్న వేదిక మీద నిలబడి, నలుగురు ఆర్టిస్టులు పాశ్చాత్య సంగీతాన్ని అందిస్తున్నారు. సంగీతానికి అనుగుణంగా 'స్టెప్స్' వేస్తూ నడుం కదిలిస్తోంది 'లూసీ.'

ఆమె చుట్టూ వున్న సోఫాల నిండా అనేక మంది పెద్ద మనుషులు కూర్చొని అమృతాన్ని సేవిసూ 'లూసీ' హొయల్ని తిలకిస్తున్నారు. అక్కడక్కడ ఖాళీగా వుండి పోయిన సోఫాలు వచ్చే మనుషులతో ఇట్టే నిండిపోతున్నాయి. హాలులోని 'బేరర్స్' అందరూ అతితెల్లని బట్టలు వేసుకొని అతి మెత్తగా అడుగులు వేసుకుంటూ నిశ్శబ్దంగా తిరుగు తున్నారు.

ఇనస్పెక్టర్ రాఘవరావు గబగబా అడుగు లేస్తూ ఆహాలులోకి వచ్చి ఒకవార సోఫాలో కూర్చున్నాడు.

ముందుగా తన చేతికున్న రేడియం వాచీలో టైము చూసుకొని తరువాత 'లూసీ' వైపు చూసేడు.

'లూసీ' అతన్ని గమనించినట్లు, ఒక చిరునవ్వు అలవోకగా పెదాలపై కదిలించింది.

పదకొండు కావటానికి ఇంకా అర గంట టయిముంది.

ఆ తరువాత ఆ హోటలు సాంప్రదాయాన్ని అనుసరించి ఒక్క నిమషం పాటు అన్నిలైట్లూ ఆర్పేస్తారు. ఆ చీకట్లో లూసీని ఎవరు చేజిక్కించుకో గలిగితే, వారికి ఆ రాత్రి ఆమెతో గడిపే అదృష్టం లభిస్తుంది.



ముందుగానే చేసుకున్న ఒడంబడిక ప్రకారం ఆ రాత్రి 'లూసీ' తనకే లభిస్తుందని రాఘురావుకి తెలుసు। అందుకే వాచిలోని ముల్లువంక ఆత్రంగా చూస్తూ కూర్చున్నాడు।

"సార్" అన్న బేరర్ పిలుపుతో వాచీ నుండి మరల్చుకున్నాడు ఇనస్పెక్టర్ రాఘవరావు।

"ఆర్డర్ ప్లీజ్" అన్నాడు బేరర్ మహావినయంగా.

"టు పెగ్స్ బ్లాక్ నైట్, 'చిప్స్' తీసుకురా!"

"జీ సాబ్।" అంటూ ఎయిర్ ఇండియా మహారాజాలా వంగి సలాము కొట్టి అర్డరు తీసుకొని వెళ్ళిపోయాడు బేరర్।

ఇనస్పెక్టరు రాఘవరావు ప్రస్తుతం కాకీ దుస్తుల్లో లేడు! పాల నురుగును గుర్తుకు తెచ్చే తెల్లని టెర్లిన్ బట్టల్లో వున్నాడు. సాయంత్రం వరకూ టోపీ క్రింద బంధించబడిన అతని నల్లని ఒత్తయిన జుత్తు స్వాతంత్ర్యం పొంది ఒళ్లు విరుచుకుంటున్నట్లు గాలికి ఇటూ అటూ తుళ్ళుతోంది! అతని కళ్ళనిండా ఎర్రదనం, మాటలనిండా తీవి, ముఖం నిండా దర్పం వున్నాయి!

'బేరర్'' మెత్తగా అడుగులు వేసు కుంటూ వచ్చి ఒక ప్లేటుతో చిప్స్, గ్లాసుతో విస్కీ టేబిలు మీద వుంచాడు. ప్రక్క నున్న 'రేక్' లోంచి సోడాబాటిలు తీసి 'కార్క్' 'ఓపెన్' చేశాడు. ఫ్లాస్కు లోంచి 'ఐస్ క్యూబ్స్' తీసి గ్లాసులో వేసి మెల్లగా సోడా అందులో కలిపేడు. కాస్త దూరంగా వున్న 'ఆష్ ట్రే' రాఘవరావుకు దగ్గరగా జరిపి అక్కడ నుండి వెళ్ళి పోయాడు.

రాఘవరావు జేబులోంచి 'బెన్సన్' పెట్టెతీసి సిగరెట్టు ముట్టించాడు. గ్లాసు లోని విస్కీ మెల్లగా చప్పరిస్తూ ఒకమారు హాలంతా కలయ జూశాడు.

ఆ పట్నంలోని అన్ని వర్గాల్లోని పెద్ద మనుషులూ ఆ హాల్లో వున్నారు. సింహాలు, గ్రామ సింహాలు, ప్రముఖ వ్యాపారవేత్తలూ వున్నారు. ఒకటిరెండు సింహాలు రాఘవరావుకేసి చూసి జోలు ఆడించాయి: ప్రక్క టేబిల వద్ద కూర్చున్న అమెరికన్ కంపెనీ ఉద్యోగి తన పక్క వాడు ఇంగ్లీషులో చెప్తున్న ప్రతి మాటకూ 'యా' అంటూ బుర్ర ఆడిస్తున్నాడు!

'బేరర్'. వచ్చి రాఘవరావు ఖాళీ చేసిన గ్లాసుని మళ్ళీ నింపి వెళ్ళాడు!

పదకొండు గంటలు దగ్గరవుతున్న కొద్దీ ఆ హాలులోని అందరి ముఖాల్లోనూ ఆత్రత హెచ్చవుతోంది. నిషా తలవరకూ ఎక్కిన కొంతమంది సోఫాల్లోంచి లేచి డాన్సు ప్రారంభించేరు. ఒక బట్టతల సింహం 'బేరర్'ని నోటికొచ్చినట్టు బూతులు తిట్టడం ప్రారంభించింది!


సంగీత వాద్యాలు తమ వేగాన్ని హెచ్చించాయి!

ఒళ్ళంతా అతి వేగంగా కదుపుతూ నృత్యం చేస్తోంది లూసీ!

ఖాళీ అయిపోయిన విస్కీ గ్లాసుని ఒక వారకు నెట్టేసి మరో సిగరెట్టు వెలి గించేడు రాఘవరావు.

వాద్యాలు తారాస్థాయి చేరుకున్నాయి!

సోఫాల్లోంచి ఒక్కరొక్కరే లేచి తూలుతూ, తుళ్ళుతూ, డాన్సు చేస్తూ 'లూసీ' వేపు అడుగులు వేయటం ఆరం భించారు! రాఘవరావు కూడా సోఫాలో నిలదొక్కుకోలేకపోయాడు. లేచి మెల్లగా అడుగులు వేస్తూ ఊగటం ప్రారంభిం చాడు. 'లూసీ' నృత్యం చేస్తూ మెలికలు తిరుగుతూ ఊగిపోతోంది! ఆమె శరీరపు




కదలికలతో హాలులోని వాళ్ళందరినీ పిచ్చెత్తించేస్తోంది!

అంతలోనే—హాలులోని దీపాలన్నీ ఒక్కసారి ఆరిపోయాయి. చిక్కని చీకటి హాలులో నిండిపోయింది. వాద్యాల సవ్వడి ఒక్కసారిగా చప్పబడిపోయింది.

బూట్ల కదలిక—గ్లాసులు క్రిందపడి పగిలిపోయిన చప్పుడు—టేబిల్సు ఊగుతున్న ధ్వని—ఒక్కసారి హాలులో నిండిపోయింది. అంత చీకటి మధ్యలోనూ లూసీ కిలకిలలు కత్తిలా దూసుకొచ్చాయి.

హాలులో దీపాలు ఒక్కసారిగా వెలిగాయి.

రాఘవరావు రెండు చేతుల్లోనూ ఇంద్ర ధనుస్సులా వంగి కిలకిల్లాడుతూ ఒళ్ళు విరుచుకుంటోంది లూసీ.

అతడు ఏమాత్రం ఆలస్యం చేయకుండా 'లూసీ'ని రెండు చేతులతో ఎత్తుకొని హాలుకి ఆనుకొని వున్న గదిలోకి తీసుకుపోయాడు. హాలులోని పెద్దమనుషులందరూ 'లూసీ'ని తీసుకుపోతున్న రాఘవరావు వంకే ఈర్ష్యగా చూస్తూ బయటకు కదిలేరు.

* * *

ఆ రాత్రి పన్నెండు గంటల వేళ—

లూసీ వెచ్చని కౌగిలిలో రాఘవరావు కరిగిపోతున్న వేళ—

హోటలు మేనకలో రకరకాల దీపాలన్నీ దేదీప్యమానంగా వెలుగుతూనే వున్నాయి.

కానీ—చిన్నతల్లి కాకా హోటేలు బల్లమీది ఆముదపు బుడ్డి దీపం మాత్రం ఆరిపోయి వుంది!!!